# దేవుని పిల్లలు సేవకులైయున్నారు

## God's Children are Servants

**పాఠ్యోద్దేశము** : క్రైస్తవులు దేవుని యొక్క సార్వభౌమాధికారమును గుర్తించినప్పుడు ఒక సేవకునిగా వ్యక్తిగతమైన పాత్రను అంగీకరింతుము అని చూపించుట.

**లేఖనములు** : మత్తయి 20:1-16, లూకా 17:5-10.

## ఈ రెండు ఉపమానములు చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యొర్దానుకు అవతలనున్న యూదయ ప్రాంతమునందలి ఒక స్థలము, మత్తయి 19:1.

**సందర్భము** : యెరూషలేము ప్రవేశించుటకు ముందు దేవునిరాజ్యము యొక్క నియమ ములను స్పష్టము చేయు సందర్భము.

**సమయము** : యేసు యెరూషలేమునకు ప్రవేశించుటకు మరియు తన మరణ మును కోరునట్లు యూదా నాయకత్వమును ఎదురించుటకు కొద్దికాలము ముందు. మత్తయి 20:17-19.

**శ్రోతలు** : జన సమూహములు మరియు పంన్డ్రెండుమంది అపొస్తలులు, మత్తయి 19:1. లూకా సువార్తనందలి ఉపమానము ప్రత్యేకించి అపొస్తలులకొరకై చెప్పబడెను. లూకా 17:5.

**లక్ష్యము** : <u>మత్తయి సువార్తనందలి ఉపమానము:</u> యేసు ఆయన రాజ్యములో వున్న "సేవాసమయము"ను లెక్కించుటకు ఉపయోగించిన ఒక విశిష్టమైన పద్ధతిని వెల్లడి చేయుటకు ఈ సంఘటన యొక్క వెలుగులో ఈ ఉపమానము తరువాత జరిగిన సంఘటనలను మత్తయి నమోదుచేసెను, ఈ ఉపమానమును యేసు ప్రత్యేకించి అపొస్తలుల యొక్క ప్రత్యేక ప్రయోజనము నిమిత్తమై చెప్పియుండ వచ్చును, మత్తయి 20:20-28.

<u>లూకా వ్రాసిన సువార్తనందలి ఉపమానము:</u> యేసు తను ఎంపిక చేసుకున్న పంన్డ్రెండు మంది కొరకు మూడు సంవత్సరముల నుండి సంచార అపొస్తలుల పాఠశాలలను నిర్వహించుచుండెను. ఇస్కరి యోతు యూదా ఆ పరీక్షలో విఫలము చెందెను అయితే మిగిలిన వారికి మూడు నెలలలోపు ఊహించనటు వంటి శక్తి ఇయ్యబడును. వారు పరిశుద్ధాత్మచేత నడిపించబడున్నటికీ వారు తమ యొక్క సొంతశీలము మరియు విశ్వాసము యొక్క శక్తిచే మరియు యదార్థతతో సేవచేసిరి. ఈ ఉపమానమునందు యేసు వారికి ఈ విధముగా చెప్పుచు నుండవచ్చును, "నా రాజ్యస్థాపనను నిర్దేశించు శక్తిని మీరు కలిగి యుందురు, అయితే నేను రాజుగా నుందును. మీరు నన్ను సేవించుచునుందురు." ఇంకొక మాటలలో చెప్పు కొనవలెనన, "మీ యొక్క నూతన శక్తి మీ తలకు యెక్క నీయ వద్దు." క్రైస్తవుల కొరకైన సందేశము యేమిటనగా, యేసు తన రాజ్యము కొరకై మనము ఫలములు ఫలింతుమని ఆశించు చున్నాడు, అయితే మనము ఇంకను కృపచే రక్షించబడు చున్నాము. మనము స్వాస్థ్యమును సంపాదించు కొనుట కొరకు కావలసిన దానినంతటిని చెయ్యలేము.

## ఉపోద్ఘాతము

*చూడుము, ఆకాశము, మహాకాశము, భూమియు, అందున్నదంతయు నీ దేవుడైన యెహోవావే - ద్వితీ. 10:14.*

ప్రపంచము యొక్క తెరపై తమను దర్శించుకొన్న అనేకమంది ప్రజలు ప్రపంచమును గూర్చి ఒక నిర్ణయమునకు ఎన్నడు రాలేకపోయిరి. వారి లోక దృష్టి, దేవునినిత్య రాజ్యమును గాని లేక క్రైస్తవులు కొరకు యేసు యాజకుడుగా మరియు రాజుగా ఉండి పరిపాలిస్తున్న ప్రస్తుత దేవుని ప్రమేయ దేవుని రాజ్యము గాని చూడలేక పోయి నది. వారు యుగాంతశాస్త్రపు స్పష్టమైన దృష్టిని కలిగిలేరు-భౌతిక మరణము ఆ తరువాత జరిగే సంఘటనలు వారికి తెలియదు.

"శేషము" ఎప్పుడు మన యొక్క "ఆస్థికత్వ లోకపు దృష్టి కలిగియున్నది" (రోమా 11:5). ముందు లేఖనమునందలి మోషే చెప్పిన ప్రకటనను మరియు దేవుని ప్రకటన లన్నిటిని మనము అంగీక రింతుము. కొందరు ప్రతిదానిలో "దేవత్వము" కలదను అభిప్రాయము కలిగియున్నారు. వారు మోషే చెప్పిన ప్రకటనను కూడా అంగీక రింతురు, అయితే దేవుడు లోకము సృష్టించిన తరువాత, ఆయన ఒక యాంత్రిక గడియారము వలె బంధించి (కట్టిపడవేసి) మనకు వదలివేసెనను అభిప్రాయమును కలిగివున్నారు.

డార్విన్ (Darwin) తెరమీదకు వచ్చిన తరువాత పశ్చిమదేశ సమాజముల యందలి అనేకమంది ప్రజలు లోకముపట్ల తమ యొక్క దృష్టిని "ప్రకృతివాదము" వైపు మరల్చిరి. తమ యొక్క లోకపు దృష్టిని వృద్ధిచేసుకొనుటలో వారు ప్రకృతిని ఒక ముఖ్యకారకముగా చూతురు. ఆస్థికత్వమునందు మరియు దేవత్వమునందు (theism and deism) దేవుడు ముఖ్యమైన చలనకారకమై యున్నాడు. ప్రకృతివాదులు పదార్థము తనకు తానుగా వున్నదని నమ్ముదురు-

తమ యొక్క ఆలోచనలలో దేవునికి స్థానము లేదు. ప్రకృతివాదుల లోకపు దృష్టిఎట్లు శూన్యవాదము (యేమియులేదు, అంతా శూన్యం)నకు దారితీయునో చూచుదము మరియు అది అట్లు దారితీసెను! ఉనికి వాదము (existentialism) అనేక రూపములలో అతీత తాత్విక చింతనకు (transcend) (భావాతీతము, ఆలోచనా పరిధికి మించినది), లేదా బంధించివున్న వనుటకు (fix), శూన్య వాదమునకు (nihilism) మార్గములో అనేక రూపములు సంతరించుకొనెను. దేవుడున్నాడను వాదము తప్ప దేవుడులేడను దృక్పథములు ఏవి మోషే చెప్పిన దానిని అంగీకరించవు.

అభివృద్ధిచెందుచున్న లోకదృక్పథము అను విషయమును మేము మరింత సరళము చేయవలెనని అనుకొనుటలేదు. మనము పరిపక్వత చెందుచున్నట్లుగానే సమస్త మానవాళి ఆలోచించుటకు వ్యక్తిగతమైన కృషిచేయవలెను. ఈ పనిని సరళముగా చేయనుద్దేశించువారు ఈ క్రిందపేర్కొనబోవు "మూడు ప్రశ్నల" పద్ధతిని దయచేసి ప్రయత్నించండి. ప్రజలు ఉపాధి కొరకు వెదకునప్పుడు మనము చేయునట్లుగా భూమిపై జీవితమును వివరించుటకు అదే ప్రాథమికమైన నియమమును ఎందుకు ఉపయోగించకూడదు? ఈ వ్యాపారము, ప్రణాళిక ఎవరి సొంతము లేదా ఎవరి అదుపులో వున్నది అని మనము అడుగుదుము. రెండవదిగా, ఆ వ్యవస్థల యొక్క లక్ష్యమును గూర్చి మనము అడుగుదుము. ఒక ఉద్యోగస్తునిగా మనము నెరవేర్చ వలసిన పాత్రయేమైయున్నదని యజమానుని మనము అడుగు దుము. అనేకమంది ప్రజలు ఈ లోకమును మరియు మానవాళిని సృజించుటలో గల దేవునియొక్క ఉద్దేశమునకు సంబంధించి వున్న ఈ మూడు ప్రశ్నలకు సమాధానములు ఎన్నడు కనుగొనకుండనే భూమిపై తమ జీవితములను ముగించు చున్నారు. ఆస్థికులు దేవుని రాజ్యముతో ఈలోకమును దృష్టింతురు ప్రజలు దేవుడు తన రాజ్యము కొరకు సృష్టించిన వాటిలో సంబంధము లేకుండ తమ లోక దృక్పథమును యేర్పరచుటకు ప్రయత్నించునప్పుడు వారు భూమిపై మానవ జీవితమును గూర్చి వివరించుటకొరకు పనిచెయ్యని ఆలోచనలు కొన్నింటిని వృద్ధిచేసిరి. ఉదాహరణకు, ఒక వ్యక్తి యొక్క లోక దృక్పథము మన సహజావసరతల తృప్తి కొరకు ప్రణాళికను కలిగిలేనట్లయితే, అతడు, ఆమె అసంతృప్తి వలన కలుగు వత్తిడితో జీవిస్తారు. మానవుల బద్రత కొరకైన అవసరత ఒక ఉదాహరణ. బైబిలు యుగాంత శాస్త్రము కలిగిలేని లోక దృక్పథము భౌతిక మరణమునకు సంబంధించి ప్రజలను భయము మరియు వత్తిడిలో ఉంచుతుంది. జాతుల, సమాజాల, కుటుంబాల పాలనలో మరణ భయము ఏలుబడి చేస్తుంది. ఒక వ్యక్తి అతడు/ఆమె యొక్క ధైర్యమును అది దొంగిలిస్తుంది. సత్యముపై ఆధారపడి ప్రజలందరికి లోక దృక్పథముపై బలమైన విశ్వాసం అవసరమైయున్నది (హెబ్రీ. 2:14-15).

మోషే తను నెబో శిఖరముపై అదృశ్యుడవుటకు ముందు ఇశ్రాయేలు సంతాన మునకు మొదటి ప్రశ్నకు జవాబును చెప్పెను. దేవుడు ఈ లోకమును సృజించెనని మరియు ఇప్పటికి అది ఆయనకు చెందునని మనము అర్థము చేసుకొనవలసియున్నది (ద్వితి. 10:14). మన పాఠ్యాంశము యొక్క ఉపమానములయందు యేసు బోధించిన రాజ్యము యొక్క నియమము ఇది. ప్రజలు కొన్నిసార్లు, దేవుడు లోకమును సృజించెనని మరియు దానిని మెరుగుపరచుటకు మానవాళికి ఇచ్చెనని నమ్ముచున్నట్లు అగుపడును. ఈ లోకమునకు మానవుడు తాత్కాలిక యజమానుడుగా నుండు అవకాశము పొందెనని భావింతురు (కీర్తన. 8:1-9; హెబ్రీ. 2:5-9). ఖచ్చితముగా, దేవుడు ఆదాము హవ్వలకు భూమిని లోబరచుకొనుడి మరియు జంతువులనుయేలుడి అని చెప్పెను. ఆయన మొక్కలను వారికి ఆహారముగానిచ్చెను. ఆది. 1:27-31 చూడుము. ఆదాము, హవ్వలు సృష్టించుట కొరకైన తమ సొంత ఉద్దేశమును వృద్ధిచేసు కొనుటకు వాటి యొక్క యజమానులుగా వుంచబడలేదు. మానవాళిని సృష్టించుట కొరకైన సంకల్పము దేవునిచే ముందుగా నిర్ణయించబడెను (రోమా 8:28-30).

## పాఠము

మానవాళిని సృజించుట కొరకైన దేవుని యొక్క సంకల్పము ఆయన బిడ్డలుగా తన మహిమను పంచుకొనుట కొరకైయున్నది. ఇది బైబిలు యొక్క సారాంశము. ఇది అనేకమారులు చెప్పబడెను, అయితే దేవుని కుమారుడుగా, ఇది మన నిత్యత్వపు గుర్తింపై యుంటుండగా, దేవుని రాజ్యమును గూర్చిన మన పాఠములన్నియు ఈ అంశమునందు అర్థము చేసుకొనబడును. దేవుని కుమారుడైన యేసుక్రీస్తునకు క్రైస్తవుల యొక్క జీవితములలో దేవుని సంకల్పము యొక్క ఫలమును తీసికొని వచ్చు అధి కారము అనుగ్రహించబడెను (మత్తయి 28:18). ఈ సంగతులన్నిటిని గూర్చిన విశ్వాస పూరితమైన అవగాహనను కలిగియుండుటను బట్టి, మన రాజైన యేసుక్రీస్తు యొక్క సేవకులుగా మన ప్రస్తుతపాత్రను అంగీకరించగల శక్తిమంతులుగా క్రైస్తవులు వుందురు. మన పాఠ్యాంశమునందలి ఉపమానములు దేవునిరాజ్యము నందలి మన ప్రస్తుత సేవకుని పాత్రను అర్థము చేసుకొనుటకు మనకు సహాయము చేయును.

మత్తయి 20వ అధ్యాయమునందలి ఉపమానము "కడపటివారు మొదటి వారగుదురు, మొదటివారు కడపటి వారగుదురు" (16వ వ॥) అను నియమమును తెలియజేయుచున్నది. అనగా దీనియొక్క అర్థము, దేవుడు క్రైస్తవులందరిని, సీనియారి టీతో, వయస్సుతో, జాతితో లేదా వ్యక్తిగతమైన సామర్థ్యముతో సంబంధము లేకుండ సమానముగా చూచును. ఈ ఉపమానమునందు దిన మంతయు పనిచేసిన ప్రజలు ఈ పద్ధతిని గూర్చి ఫిర్యాదుచేసిరి. వారు తమ మనస్సులలో బాధితులయిరి. దేవునికి గురుతుగానున్న భూస్వామి అది తనకు చెందునని వారికి జ్ఞాపకము చేయవలసివచ్చెను. ఆయన ఔదార్యముగలవాడై యుండి నందుచేత వారు అసూయపడకుండా వుండియుండవలసినది. ఆయన యొక్క సార్వ భౌమాధికారము యొక్క

సంపూర్ణతను అంగీకరించినట్లయితే అసూయపడకుండ ఆయనయొక్క పద్ధతిని వారు అంగీకరించి యుండెడివారు.

దేవునికి సంబంధించి క్రైస్తవులు తమ తండ్రిగా ఆనందింతురు, అయితే మన తండ్రి "సర్వశక్తిమంతుడైన దేవుడు"అని మనము మరచిపోకూడదు. ప్రతి ఒక్కరికి ప్రతి దానిని సమృద్ధిగా అందించగలుగుటకు ఆయన శక్తిమంతుడైయున్నా డనుటకు మనకు ఇది ఋజువైయున్నది. అందుచేత, ఎవనిని బాధించక ఆయన ఔదార్యము గలవాడైయున్నాడు. క్రైస్తవులు ప్రతిఫలములు యిచ్చు దేవుని పద్ధతిని దృష్టించి సమృద్ధితో అనారోగ్యకరమైన లేమి భావనలను అధిగమించగలరు.

క్రీస్తునందలి దేవుని కార్యక్రమము యేసు ఉపమానమునందు ముందుగా కనిపించును. దేవుడు ప్రజలను నిరంతరము "క్రీస్తునందు" అను పరిధిలోనికి పిలచు చున్నాడు (2కొరింథి 2:14-16). మనమందరము నీతిమంతుడుగా తీర్చబడిన జీవిత ములను అనుభవించుచున్నాము గనుక సంఘమునందు సీనియారిటీ లేదా ఉన్నతులు అను కార్యక్రమము లేవియు లేవు (రోమా 5:18). మనమందరము శిక్షణలో వుంటిమి (1 పేతురు 4:1,2). మనమందరము బలహీనమైన శీలముతో మరియు శరీరాశతో సమస్యను కలిగి యున్నాము (రోమా 6:12-14). మనకందరకు కృప మరియుకనికరము అవసరమైయున్నది. (1 యోహాను 1:6-9). దేవుడు ఔదార్యము చూపి మనము ఎంతకాలమును బట్టి సేవ చేయుచున్నామో సంబంధము లేకుండా మన అవసరత లన్నిటిని తీర్చుచున్నాడు (యూదా 24,25).

పరిశుద్ధాత్ముడు మనము తిరిగి జన్మించిన తొలిదినము నుండి పక్షపాతము చూపకుండ మనందరితో సమానముగా సహవాసము చేయుటకు సిద్ధముగానున్నాడు (అపొ. కార్య. 5:32). క్రైస్తవులందరు యేకరీతిగా నీతిమంతులుగా లెక్కించబడుదురు (రోమా 5:1). అందరు పరిశు ద్ధులైయున్నారు, మరింత పరిశుద్ధులుగా రూపొందు చున్నారు (కొలొస్స 1:2, 3:8-11). అందరు దేవునికి సమానముగా ప్రాముఖ్యమైనవారే (1 పేతురు 2:9,10). తీర్పుదినమునందు, ఎంతకాలము నుండి మనము క్రీస్తుసంఘ సభ్యులము అను ప్రశ్న ఉత్పన్నముకాదు. ఆయన శరీరమునందు యే స్థానమును మనము కలిగి యున్నాము అనునది ప్రశ్నకాదు. ప్రశ్నయేమిటనగా, యేసు యొక్క స్వరూపములోనికి మనము మార్చబడుచుండగా మనము విశ్వాసముగల సేవకులమై యున్నామా? మనము దేవుని సేవించుటకు ఎన్నుకొనినప్పుడు మనము "పిలువబడిన పిలుపునకు తగినట్లుగా" జీవించామా (రోమా 12:4-8, ఎఫెసీ. 4:3)? మనము సేవచేయుట మరియు క్రీస్తు స్వరూపములో మార్చబడుట అను వాటిపై మన దృష్టిని కేంద్రీక రించుటను కోల్పోయినట్లయితే, యేసు ఉపమానమునందు సాదృశ్యముగా చెప్పబడిన వారివలె మన "హక్కులను" గూర్చి ఫిర్యాదుచేయు ఒకనివంటి వారమవుదుము.

ప్రపంచమునందలి వ్యవస్థలు తమ ఉద్యోగస్థులకు ప్రోత్సాహకాలిచ్చుటకు తమ సేవలయొక్క సీనియారిటీని మరియు ప్రతిభను ఉపయోగింతురు. ఇది కని కరము లేని నీతియైయున్నది - ఇది చట్టముయొక్క తత్వమైయున్నది. క్రైస్తవుల కొరకైన దేవునియొక్క కార్యక్రమము విశ్వాసమును బట్టి కృపను ఆధారము చేసుకొనినదై యున్నది (ఎఫెసీ 2:8,9). ఆయన కార్యక్రమము క్రైస్తవుల యొక్క కోరికలను తీర్చును, అందుచేత మన సేవాపాత్రలలో వుంటుండగా మనమందరము దేవుని కుమారులుగా వృద్ధిచెందుదుము. దేవుని యొక్క కార్యక్రమము ఒక పాఠశాలయందలి ఒక తరగతి యొక్క విద్యార్థులవలెనున్నది. ప్రతి విద్యార్థి మరొక విద్యార్థికంటె ప్రాముఖ్యమైన వాడైయున్నాడు. సీనియారిటీ పథకములు ప్రజలలో బేధములను సృష్టించును. మన పాత్రను మనము జ్ఞప్తించుకొని, విశ్వాసము కలిగి నడచు కొనినట్లయితే-దేవుని కార్య క్రమము తప్పక సమానమైన అవకాశము కలుగజేయునదై యున్నది. (1 పేతురు 1:17).

హెబ్రీ పత్రికయందు యేర్పాటు చేయబడిన నియమమును మనసులో పెట్ట వలెనని మేము కోరుకుంటున్నాము. "ఇప్పుడు పనిచేయుము, తరువాత విశ్ర మించుము". ఆనందభరితులైన దేవుని బిడ్డల కొరకు విశ్రాంతి నిలచియున్నది. హెబ్రీ. 4:9-11 చూడుము. యేసు శరీరము నందు ఆయనను సేవించుటకు చేయు ప్రత్యేకమైన పనిని ఎంపికచేసుకొను అధికారమును సంఘమునందలి ప్రతి సభ్యునికి దేవుడు అనుగ్రహించెను (రోమా 12:4-8). "నాలో ఎటువంటి సామర్థ్యములు లేవు" లేదా "నాకు సమయముంటే నేను చేసియుండేవాడిని" అని చెప్పు సాకులు రెండును అపొస్తలుడైన పౌలు యొక్క "యెంపిక పట్టిక"లో లేవు.

లూకా సువార్త 17వ అధ్యాయమునందున్న ఉపమానము, పాతబడిపోయిన తరువాత క్రైస్తవులలో కొన్ని సార్లు వృద్ధిచెందు సమస్యను గూర్చి చర్చించుచున్నది. ఈ సమస్య హెబ్రీపత్రికయందు కనిపించు సమస్యకు సమానమైనదై యున్నది. హెబ్రీ క్రైస్తవులు మొదటిసారి వెలిగించబడినప్పుడు వారు తీవ్రమైన శ్రమలలో వుండి కూడా దేవుని ఆనందముగా సేవించుటకు అంగీకరించిరి (హెబ్రీ. 10:32-35). ఒక స్థానము నుండి "తొలగిపోవుట" ప్రారంభించిరి. (హెబ్రీ. 2:1). వారు వినుటకు మందులైరి గనుక బోధకులుగా వుండలేకపోయిరి మరియు ఆత్మసంబంధ మైన సంగతులను చర్చించలేకపోవుచున్నారు. ఫలితముగా, వారికి మరొకరు వచ్చి ప్రాథమికమైన సంగ తులను బోధించవలసి వచ్చెను (హెబ్రీ. 5:11-6:3). స్పష్టముగా, వారు ఇతర విభాగము లలో కూడా బాగుగా పరిచర్యచేయుట లేదు, ఎందుచేతననగా క్రైస్తవులను తయారు చేయు వారి యొక్క "ఉత్పత్తి విభాగము" యించుమించుగా చనిపోయెను (హెబ్రీ. 6:7-9). చివరగా, వారు ఇక ఎంతమాత్రమును పరిచర్యచే శిక్షణ నొందుటకు సిద్ధముగా లేరు (హెబ్రీ. 12:4-13).

హెబ్రీ గ్రంథకర్త వారు నమ్మకమునకు సంబంధించి సమస్యను కలిగివున్నారని చెప్పెను, “కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి, దాని ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చిన వారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది” (హెబ్రీ. 10:35,36).

ఎందుకు క్రైస్తవులు పరిచర్య చేయుటను ఆపుదురు? మనము దేవుని వాక్యమును కేవలము చదువుతాము అనగా వాక్యము విశ్వాసముతో కలపబడలేదు, మనముదృష్టిని కోల్పోతాము, అది మన సేవను ఆటంకపరుస్తుంది. ( హెబ్రీ 4:2) ఆత్మ విశ్వాసమును కోల్పోవుట దీర్ఘకాలము నుండి ముదిరిపోయిన సమస్య కాగలదు మనము సేవించుట అను మన ఆశక్తిని కోల్పోవునపుడు బాధించబడితిమని తెలసికొన వలెను. అపొస్తలుడైన యోహాను యొక్క పరిష్కారమును చూడుము. (1 యోహాను 2:28, 3:21,22, 4:17 మరియు 5:13,14). కొంతమంది క్రైస్తవులు “సేవకుని స్థాయికి పైగా నున్న” స్థానమునకు హెచ్చించబడితిమి మేము అని ఆలోచించుట ప్రారంభింతురు. మనము భూమిపై జీవించినంతకాలము సేవా దృక్పథము ను కాపాడుకొనవలెనని యేసు మనకు జ్ఞాపకము చేయుచున్నాడు. ఆయన ఈలాగు చెప్పెను, “అటువలె మీరును మీకు ఆజ్ఞాపింప బడినవన్నియు చేసిన తరువాత - “మేము నిష్ ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసి యున్నామని చెప్పుడనెను.” (లూకా 17:10).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఒక వ్యక్తి తన జీవితమును దృష్టించుటను వృద్ధిపరచు కొనునట్లు సహాయము చేయు మూడు ప్రాథమికమైన ప్రశ్నలను పేర్కొనుము?
2. దేవుని యొక్క సార్వభౌమాధికారమును గూర్చి ఆది 1:1 మరియు ద్వితి. 10:4 రెంటినందలి సమాచారమును ఉపయోగించి, ఒక సంపుట వ్రాయుము?
3. రెండవ ప్రశ్నకు సంబంధించిన మీయొక్క సమాధానమునందలి సమాచారమును ప్రజలు పరిగణనలోనికి తీసుకొననప్పుడు కొన్నిసార్లు వృద్ధిచెందు తప్పుడు దృక్పథము యేమైయున్నది?
4. దేవుని, సృష్టియందలియే భాగమును ఆయన మానవాళికి గృహనిర్వాహకత్వమునకు ఇచ్చెను?
5. దేవుని సృష్టికి సంబంధించి ఆయన మానవాళికి యెటువంటి కార్యక్రమమును ఇయ్యలేదు?
6. ప్రస్తుతము సేవకుని యొక్క పాత్రను అంగీకరించుటకు మనము సిద్ధపడక ముందు ఏ వాస్తవాలను మానవాళి అర్థము చేసుకొనవలెనని మరియు అంగీకరించవలెను?
7. మనము ఇప్పుడు కలిగియున్నట్టుగానే విశ్వాసులైన క్రైస్తవులు అదే పాత్రను నిత్యత్వమునందు కలిగియుందురా?
8. నేడు సంఘము కొరకై మత్తయి 20:1-16 నందలి యేసు ఉపమానము యొక్క ముఖ్యమైన అంశము యేమైయున్నది?
9. దేవుడు ఇతరులకు ఇచ్చు ఆశీర్వాదములపట్ల మనము అసూయపడినప్పుడు ఎటువంటి స్థానము నుండి దేవునిని మనము త్రోసివేతుము?
10. దేవుని యొక్క కుమారత్వ కార్యక్రమమునందు ప్రపంచము నందలి సీనియారిటీ మరియు ప్రతిభ పద్ధతులు ఎందుకు విఫలము చెందును?
11. లూకా 17:7-10 నందలి యేసు ఉపమానము యొక్క ముఖ్యమైన అంశము యేమైయున్నది?
12. ప్రజలు లోకదృష్టిని వృద్ధిపరచుకొనుచున్నప్పుడు వారు మొదటిగా ఎవరిని గూర్చి మరియు వేనిని గూర్చి (ఆలోచింతురు) పరిగణింతురు?